RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 246 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ బుధవారం , ఆగష్టు 27, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :246 Rangareddy Editor: Ganji Venkatesh Wednesday, August 27, 2025 Pages:8 Price: 3/-

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు



పాట్నా,ఆగస్ట్26(పద్మక్రాంతి):

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ–సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.



## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

- ప్రత్యేక ఏర్పాట్లతో పాటు బందోబస్తు
- ట్రాఫిక్ మళ్లింపు ప్రకటించిన పోలీసులు

హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):

మిగతా 3 లో



## ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

గాంధీనగర్,ఆగస్ట్26(పద్మక్రాంతి):

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు

3 లో

## కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

- క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి

శ్రీనగర్,ఆగస్ట్26(పద్మక్రాంతి):



జమ్ముకశ్మీర్ ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే డోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కరువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ

3 లో

## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

- నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు
- సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ



వాషింగ్టన్,ఆగస్ట్26(పద్మక్రాంతి):

భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన

3 లో

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

- ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్
- 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై

మిగతా 3 లో

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

కరీంనగర్,ఆగస్ట్26(పద్మక్రాంతి):



కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు– అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు– వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రోహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు– బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే త–రహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ–పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు.

మిగతా 3 లో



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

### కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు– తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు– నిర్వహించే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## గవర్నర్లకు విచక్షణాధికారం

- ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

న్యూఢిల్లీ,ఆగస్ట్26(పద్మక్రాంతి):



గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రా–యపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ప్రకృతి ప్రేమే... వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# గణపతి సర్వశక్తులకు అధిపతి

- అందుకే ఆయనకు తొలిపూజ

**కాణిపాకం,ఆగస్ట్26(పద్మక్రాంతి):** గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు. సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవునని అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు. కర్మయోగులకు ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.



# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

- నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

**యాదగిరిగుట్ట,ఆగస్ట్26(పద్మక్రాంతి):** ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాఃతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.





# గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

- కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడు
- ముంబై సిద్ధి వినాయకుడి ఆలయం

**చిత్తూరు/ముంబై,ఆగస్ట్26(పద్మక్రాంతి):** వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి

తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది. మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజసాధన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు.






RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట



మొదటి పేజీ తరువాయి

గణేశ్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణేశుడికి ఏటా ఆదరన పెరుగుతోంది.
ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి వద్దకు వస్తుంటారు. ఇక వారాంతపు రోజులైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు. ఈ విషయమై సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్ వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఇక్కడ ఆరుగురు డీఎస్పీలు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 52 మంది ఎస్ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, 22 ప్లటూన్ల సిబ్బందిని వినయోగిస్తున్నట్లు- తెలిపారు. ప్రతి రోజూ తరచుగా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తాయని, 60 సీసీ కెమెరాల ద్వారా భక్తుల భద్రతను సమీక్షిస్తామని తెలిపారు. అన్ని మార్గాల్లో డోర్ ఫ్రేం, హ్యాండ్ మెటల్ డిటెక్టర్లతో భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు.
ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే దర్శనానికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులు విలువైన ఆభరణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నంలోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు. ఉత్సవ కమిటీ- తరఫున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ- సిబ్బందిని తమకు అందించాలని పోలీసులు కోరారు. తమ సిబ్బందికి అదనంగా వారి సేవలను 3 షిఫ్టుల్లో వాడుకుంటామని, మొత్తం 100 మందిని తమకు అప్పగిస్తే వారికి పోలీసు అధికారులు అవసరం మేరకు వినియోగించుకుంటారని ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపారు.
ఖైరతాబాద్‌లో బుధవారం బడా గణేశ్ కొలువు దీరనున్నాడు. గణనాథుడిని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ చుట్టుపక్కల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఖైరతాబాద్, షాదన్ కాలేజీ, నిరంకారి, ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, మింట్‌కాంపౌండ్, నెక్లస్ రోటరీ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు. ఈ నేపథ్యంలో పది రోజులపాటు- వాహనాలు దారిమళ్లింపులు ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

మొదటి పేజీ తరువాయి

మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

మొదటి పేజీ తరువాయి



అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు



మొదటి పేజీ తరువాయి

ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటుందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

మొదటి పేజీ తరువాయి ..

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## కాశ్మీర్‌లో మరోమారు

# భారీ వర్షాలు

రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కరువా, సాంబా, డోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు- తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి.
జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలను మూసివేశారు. కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టు-కుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు- అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

# వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

- కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

**జమ్మూ,ఆగస్ట్26(పద్మక్రాంతి):**



భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఘటనస్థలిలో అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఘటనలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# పీర్జాదిగూడలో వాడవాడల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- కార్పొరేషన్ పరిధిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు
- మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు



మేడిపల్లి,ఆగస్టు 26,పద్మక్రాంతి:




శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా "మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఇతర మునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎలాంటి నిర్మాణాలు వద్దు

- ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్ కోసం సర్వే చేసినట్లు వార్తలు
- కాళీ స్థలాన్ని పూర్తిగా వీరాంజనేయ స్వామి ఆలయానికి కేటాయించండి
- మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి

మేడిపల్లి,ఆగస్ట్ 26,పద్మక్రాంతి:



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో సెంట్రల్ గవర్నమెంట్ వారు చార్జింగ్ పాయింట్ నిర్మించుటకు సర్వే చేస-



్తున్నట్టుగా సోషల్ మీడియా ద్వారా ద్వారా తెలుసుకున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి సర్వే నెంబర్ 103 లో గల దేవాదాయ శాఖ స్థలం 4740 చదరపు అడుగుల ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి ఉత్సవాలు,బతుకమ్మ ఉత్సవాలు,దసరా ఉ త్సవాలు నిర్వహించుటకు ఉ పయోగిస్తున్నామని,గతంలో ఈ ప్రాంతంలో ప్రభుత్వ క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశారని తక్షణమే అబోర్డును తొలగించి ఆ స్థలాన్ని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి కేటాయించాలని, స్థలంలో వేరే ఇతర నిర్మాణాలకు, కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకూడదని ఆలయ ధర్మకర్తలతో కలిసి ఆలయ చైర్మన్ కావడపు రామ్ రెడ్డి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తవిటి ప్రశాంత్ కుమార్,భాస్కర్,లక్ష్మణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలకు శాశ్వత విముక్తి





- శరవేగంగా కొనసాగుతున్న ఎస్ ఎన్ డి పి పనులు
- మున్సిపల్ కమిషనర్,ఎస్ఎన్ డిపి అధికారులు,కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి

మేడిపల్లి,ఆగస్టు 26,పద్మక్రాంతి:

వర్షాకాలం వచ్చిందంటే వరద నీటిలో ఇండ్లు మునిగిపోయి,ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయి,పిల్లల సర్టిఫికెట్లు తడిచిపోయి బిక్కుబిక్కున ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల కన్నీటి కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయి. బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిపేందుకు సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ఎన్ డిపి పనులు శరవేగంగా చకచకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావుతో కలిసి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఎస్ ఎన్ డి పి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమైన ఎస్ ఎన్ డిపి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలను తొలగించేందుకు కాంగ్రెస్ పెద్దల చొరవతో ఎస్ ఎన్ డిపి పనులు పున:ప్రారంభమై యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలకు విముక్తి లభించబోతుంది. ఎస్ ఎన్ డి పి పనులు శరవేగంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు,ఎస్ ఎన్ డి పి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంట్రాక్టర్లకు పీర్జాదిగూడ ప్రజల పక్షాన తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డుపై ప్రమాదం సీపీఆర్ తో ప్రాణం కాపాడిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి..

## డా రవి కుమార్ నాయక్..



పద్మక్రాంతి, ఆగస్టు 26, ( కల్వకుర్తి ప్రతినిధి ):

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం పరిశీలించి వంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న సమయంలో. రోడ్డుపై ప్రమాదానికి గురై ప్రాణాపాయం లో ఉన్న వ్యక్తిని గమనించారు.

తక్షణమే స్పందించిన డా. రవి కుమార్ నాయక్ అక్కడికక్కడే సిపిఆర్. కార్డీఓ అందించి బాధితుడి ప్రాణాలను నిలబెట్టారు. అనంతరం ప్రాథమిక చికిత్స చేసి. 108 అంబులెన్స్ పిలిపించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో స్వ-యంగా మాట్లాడి బాధితుడికి అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

బాధితుని ప్రాణాలను రక్షించడంలో జిల్లా వైద్యాధికారి చూపిన మానవతా దృక్పథం సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రజల ప్రాణాలను కాపాడడం ఆరోగ్య సేవలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం తన బాధ్యతగా భావించే డా. రవి కుమార్ నాయక్ సేవాగుణం ప్రశంసనీయమైంది.

# వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

- మున్సిపల్ కమిషనర్ కు బోడుప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి



మేడిపల్లి,ఆగస్టు 26,పద్మక్రాంతి:

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి – బోడుప్పల్ శాఖ కన్వీనర్ ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శైలజాను కలిశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని వినాయక మండపాల వద్ద శుభ్రత,రోడ్ల గుంతలు పూడ్చడం,ఫాగింగ్ వంటి విషయాలు చర్చించడం జరిగింది. అలాగే నిమజ్జనం జరిగే చెరువుల దగ్గర సిబ్బందితో భద్రత భక్తులకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహాదారు బజార్ కిరణ్ గౌడ్,కో-కన్వీనర్లు శ్రీనివాస్ పడిదల,వంగరి సాయి కుమార్,అనిల్ చారి,సత్యం చారి,సాయి నరెందర్,పద్మా రెడ్డి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 29న సర్దార్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం 8వ ఆవిర్భావ వేడుకలు

- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు
- సర్దార్ సర్వాయి పాపన్న సేవా పురస్కారాలు అందించేందుకు కమిటీ ఏర్పాట్లు



మేడిపల్లి,ఆగస్టు 26,పద్మక్రాంతి:

సర్దార్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము 8వ ఆవిర్భావ వేడుకలు,సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు ఆగస్టు 29వ రోజున బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని మాజీ మంత్రి విరసనోళ్ళ శ్రీనివాస్ గౌడ్ ను సర్దార్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పల్సమ్ సోమన్న గౌడ్,రాష్ట ఉపాధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్,కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ తదితరులు కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మధు.



గుర్రంపోడు:ఆగస్టు 26(పద్మక్రాంతి ప్రతినిధి)

గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలోని రామాలయంలో కస్తూరి ఫౌండేషన్ వారి సౌజన్యంతో మంగళవారం చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పసుపులేటి మధు ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు,స్థానిక నాయకులు ఐతగోని కృష్ణ గౌడ్,కొత్త నాగరాజు,తేలుకుంట్ల రవి, రామకృష్ణ,శంకర్,రమేష్,వెంకన్న రవీందర్,ప్రభాకర్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌బీఎస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి: తహశీల్దార్ పీ శ్రీనివాస్.

గుర్రంపోడు:ఆగస్టు 26(పద్మక్రాంతి ప్రతినిధి)



గుర్రంపోడు మండలంలో ఎన్ఎఫ్‌బీఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం మండల తహశీల్దార్ పి. శ్రీనివాస్ సూచించారు. పేద కుటుంబాల్లో ముఖ్య ఆర్థిక ఆధారమైన వ్యక్తి ఆకస్మిక మరణం చెందిన సందర్భాల్లో ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకమే ఎన్ఎఫ్‌బీఎస్ అని తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల కుటుంబ ప్రధానులు సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మృతిచెందినప్పుడు కుటుంబానికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,మరణ ధృవపత్రం తదితర అవసరమైన పత్రాలతో మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది పేద కుటుంబాలు లబ్ధి పొందేలా ప్రజలు ముందుకు రావాలని తహశీల్దార్ కోరారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి హాని జరుగుతుంది

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

పద్మక్రాంతి, ఆగస్టు 26, (కల్వకుర్తి ప్రతినిధి):



కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించే వారంతా మన పురాతన, శాస్త్రోక్తమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





పాపన్నపేట్,ఆగస్టు26(పద్మక్రాంతి):

పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.

ఈసందర్భంగా సిబ్బంది హాజర పట్టిక ఓపి రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచన చేశారు.ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు పని చేయాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా మెలుగుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.సీజనల్ వ్యాధులకు ప్రజలకు వ్యాప్తి చెందకుండా. జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ఈకార్యక్రమంలో పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- **బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి**

పద్మక్రాంతి, ఆగస్టు 26(యాచారం):



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజల అందరి మీద ఉ ండాలంటూ, పర్యావరణ రహిత వినాయక చవితిని జరుపుకుందాం, విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ గణనాథుడి పూజ ద్వారా ప్రతి ఇంటికి సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి...






పద్మక్రాంతి, ఆగస్టు 26, (కల్వకుర్తి ప్రతినిధి ):

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది వివరాల ప్రకారం. పెద్దాపూర్ గేటు సమీపంలో టూ వీలర్ పై వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది దీంతో అతని తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతి చెందిన వ్యక్తి కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఐయిలా జంగయ్య గౌడ్. గుర్తించి హాస్పిటల్‌కు తరలించారు.

# ఐకెపి వివోఏలను ఎట్టిచాకిరీ చేయించడం ప్రభుత్వానికి తగదు

**జిల్లా అధ్యక్షురాలు సుమలత**

పద్మక్రాంతి, ఆగస్టు 26, (కల్వకుర్తి ప్రతినిధి):




కల్వకుర్తి డివిజన్లో ఐకెపి వివో ఏ ల జిల్లా సమీక్ష సమావేశం యుటిఎఫ్ భవనం లో జరిగింది.ఈ సమావేశంలో ఐకేపీ సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు దేవయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐకెపి వి వో ఎ లా,సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత హాజరై మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి రాకముందు వివోఏ లకుఅనేక హామీలు ఇచ్చి కనీస వేతనం 26000 వేల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యము ల్యాప్టాప్ నెట్ సౌకర్యాలు ఇస్తామని ఇప్పుడు ఆ మాట మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి సి ఐ టి యూ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సిఐటియు అధ్యక్షులు ఆంజనే-యులు వివోఎ లా సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుర్గన్న,మరియు వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, హాజరై మాట్లాడుతూ ఐకేపీ వివోఏ లను కాంగ్రెస్ ప్రభుత్వం పావు లాగా వాడుకుంటూ మా యొక్క శ్రమను దోచుకుంటూ మాపై అధికారులు మమ్ములను మోసం చేస్తున్నారని ఏట్టి చాకిరి శ్రీనిధి రికవరీ చేయడం అనేక యాప్లతో మోసం చేయడం లాగిన్లు అధికారులు అయితే వర్క్ చేసేది మా వివోఏ లు ఇదెక్కడి న్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు వాపోయారు.తక్షణమే మా యొక్క సమస్యలు ప్రభుత్వాలు గుర్తించి మా యొక్క సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఐకెపి వివో ఏ ల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గన్న ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఐకెపి వివోఏ ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంజన్న జిల్లా ఆఫీస్ బే-రర్స్ జంగమ్మ , దేవయ్య, రామస్వామి, కల్వకుర్తి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మల్లేష్ , అరుణఅక్క రాధా ,వంగూరు మండల గౌరవ అధ్యక్షులు లక్ష్మక్క, కోశాధికారి రాజేందర్ , దివ్య ,రూపిని, శ్రీలత, సల్మా, గంగ, షబానా, చారకొండ మండల్ చంద్రకళ ,రాధా, వెల్దండ మండల అలివేల ,వనిత, లక్ష్మి తలకొండపల్లి మండల వివోఏలునరసింహ ,కృష్ణారెడ్డి ,బాలకిష్టయ్య,కడ్తాల్ మండలం నుండి జంగయ్య లావణ్య, కృష్ణవేణి తిమ్మాజిపేట మండలం కళ్యాణ్ నాగర్ కర్నూల్ మండల్ నుంచి ధర్మయ్య ఉన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించడం గొప్ప సంస్కారం.

- మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు.
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ.

మహేశ్వరం, ఆగస్టు 26( పద్మక్రాంతి ప్రతినిధి):



మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం, పూజించడం గొప్ప సంస్కారమని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఘట్టుపల్లి వీర హనుమాన్ దేవస్థానంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తి తోపాటు పర్యావరణ, పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. మట్టి వినాయకుల కొనుగోలు వల్ల స్థానిక వృత్తి కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించడం దైవత్వంతో కూడుకున్నట్లుంటుందని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ప్రసాద్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, నాయకులు ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్, బొల్లు కుమార్, యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్, రాజు నాయక్, గణేష్, శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

# బోడుప్పల్ అభివృద్ధికి హెచ్ఎండిఏ నిధులు

- హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను కలిసిన బోడుప్పల్ నేతలు
- హెచ్ఎండిఏ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్

మేడిపల్లి,ఆగస్టు 26,పద్మక్రాంతి:



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ పరిధిలో రోడ్ల విస్తరణ, సదుపాయాల మెరుగుదలకు హెచ్ఎండిఏ నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు,రవాణా వ్యవస్థ మరింత మెరుగవుతుందని,అలాగే భవిష్యత్తులో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొనిహాల్లైబ్రరీ,మినీ ఫంక్షన్ హాల్స్ వంటి సామాజిక వసతుల కోసం, అదే విధంగా బోడుప్పల్లో 2 వైకుంఠ దామాల నిర్మాణాల కోసం కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని అజయ్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,సీసా వెంకటేష్ గౌడ్, భూక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి.

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 26, (పద్మక్రాంతి ప్రతినిధి):



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్లపై, ఇందిరమ్మ ఇండ్లపై, వన మహోత్సవంపై మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు గుర్తించిన చెరువుల వద్ద సానిటేషన్, భారీ కేడింగ్, లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో గ్రౌండింగ్ పూర్తి అయి బేస్మెంట్ స్థాయి వరకు వచ్చిన ఇండ్ల లబ్దిదారులకు పేమెంట్ చేయాలని సూచించారు. వన మహోత్సవం పైసమీక్షిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ ను అధిక సంఖ్యలో చేపట్టాలని కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనరులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని దేవునిగా చేద్దాం... భక్తిని పూజగా అర్పిద్దాం.

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్. సి.నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 26 (పద్మక్రాంతి ప్రతినిధి):



మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్. సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనములోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు



పాటు పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో త-యారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకట నర్సయ్య, ఏఇఎస్.ఆర్. మహేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## అనారోగ్యంతో ఉన్న బాలికకు జగ్గారెడ్డి చేయూత



**పద్మక్రాంతి, ఆగస్టు 26 ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

కార్పోరేట్ ఆసుపత్రిలో బాలిక చికిత్స కు సహాయం చేస్తానని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ 9 సంవత్సరాల వయస్సు లో అనారోగ్యానికి గురైంది.. దసరా పండగ సంధర్భంగా అమ్మమ్మ ఇంటికి వెల్లిన సుష్మ అనుకోకుండా జరిగిన పొరపాటుతో చపాతీ పిండిలో చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్ర అనారోగ్యం పాలైంది. గత 9 సంవంత్సరాలుగా మంచానికే సుష్మ పరిమితమైంది. ఆర్థిక స్థోమత లేకపోవడంతో తండ్రి మహేష్ కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించలేకపోయారు. ఈ విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి తండ్రి మహేష్‌ను పిలిపించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. డాక్టర్ చంద్రశేఖర్ తో మాట్లాడి అన్ని రకాల వైద్య పరిక్షలు చేసి ఎలాంటి వైద్యం చేస్తే పాప మళ్ళీ లేచి నడవగలదో చెప్పాలని జగ్గారెడ్డి సూచించారు. సర్జరీ లాంటి చికిత్స అవసరం అయితే తాను మరికొంత ఆర్థిక సహాయం చేయడమే కాకుండా సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. జగ్గారెడ్డి 3 లక్షల ఆర్థిక సహాయం చేశారు.

## జీవాలకు టీకాల పంపిణీ.



**మిడ్జిల్, ఆగస్టు 26, పద్మక్రాంతి:**

మిడ్జిల్ మండల కేంద్రంలోని జీవాలకు టీకాలు పశువైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోగాల నివారణ చర్యల గురించి గొర్రెల కాపరులకు వివరించారు. జ్వరం, న్యూమోనియా, విరేచనాలు, మరణం సంభవించే ప్రమాదం ఉందన్నారు .మిడ్జిల్ మండల గొర్రెల, మేకల కాపరులు జీవాలకు తప్పనిసరిగా పిపిఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు.

## వినాయక చవితికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు.

**పద్మక్రాంతి, ఆగస్టు 26, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టబడ్డాయని ఎస్పీ. డి.జానకి, ఐపీఎస్. తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామన్నారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రదేశాలైన బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, క్లాక్ టవర్ కూడలి, మెట్టుగడ్డ కూడలి ఇతర రద్దీ ప్రాంతాలలో బాంబ్ డిస్పోసల్ స్క్వాడ్ (బీడీస్), డాగ్ స్క్వాడ్ బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ తనిఖీలలో పబ్లిక్ ప్లేసులు, వాహనాలు, లగేజ్‌లు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించారు. పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడానికి జిల్లా పోలీసులు అన్ని విధాలుగా సహకరిస్తారని చెప్పారు.

## ఐఐఎస్ఈఆర్ విద్యార్థినికి అభినందనలు తెలిపిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 26,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని నర్నూర్ మండలం, తాడి హేట్నూర్ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని, ఐఐఎస్ఈఆర్ ( ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ) ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ టాప్ 5లో సిటు సంపాదించిన రాథోడ్ అలేఖ్య ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో విద్యార్థిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంటనే విద్యార్థినికి అడ్మిషన్ ప్రక్రియకు సహాయంగా రూ. 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ విద్యార్థిని మరిన్ని గొప్ప విజయాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మన దేశానికి మరిన్ని సేవలు భవిష్యత్తు లో అందించాలని ఎమ్మెల్యే ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లింగాపూర్ మండలం బిఆర్ఎస్ నాయకులు సునావత్ కిషన్, జాదవ్ విజయ్, జాటోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ నియోజకవర్గానికి యూరియాను అధికంగా కేటాయించాలి.

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

**పద్మక్రాంతి, ఆగస్ట్ 26, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

మహబూబ్ నగర్ నియోజకవర్గానికి యూరియాను అధికంగా కేటాయించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధికారులతో యూరియా పంపిణీపై సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లోని వేలాది మంది రైతులు యూరియా కోసం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్నారని, దానివలన కొన్ని సందర్భాలలో యూరియా కొరత ఏర్పడుతుందని, దీని వలన కొంతమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పర్నికా రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘా రెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి ఏర్పాట్లపై సమీక్ష.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 26,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే తో కలిసి ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి, ప్రాజెక్టు ఆఫీసర్ ఖుష్బూ గుప్తా మంగళవారం శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా గారి 101వ జయంతి ఏర్పాట్లపై విస్తృతమైన సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 30న జరగనున్న ఈ మహోత్సవం జైనూర్ మండలం, పట్నాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా సిద్ధమహా యోగ పీఠ ధర్మ సేవ సమితి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొని, కార్యక్రమం విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాబా ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. అనంతరం పూలజీ బాబా జయంతి ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ చేశారు.

ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పూలజీ బాబా సమితి పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అసమర్థుడు.

- నిందించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

**నవాబ్ పేట్, ఆగస్టు 26 (పద్మక్రాంతి):**



మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఎందుకు అసమర్థుడని అంటున్నానో దానికి తగిన ఆధారాలు చూపుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. మంగళవారం నవాబుపేట మండల కేంద్రంలోని నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందించారు. లక్ష్మారెడ్డి లేవనెత్తిన అన్ని ప్రశ్నలకూ తాను త్వరలోనే జవాబు చెబుతానని అన్నారు. ముడా ద్వారా జడ్చర్లకు రావాల్సిన నిధులను మహబూబ్ నగర్ కు వాడుకోవడానికి చేసిన తీర్మానంపై లక్ష్మారెడ్డి సంతకం చేసిన తీర్మానం ప్రతిని ఆయన తాను పాల్గొన్న నవాబుపేట సభలో ప్రజలకు చూపించారు. జడ్చర్లకు రావాల్సిన ముడా నిధులను లక్ష్మారెడ్డి మహబూబ్ నగర్ లో వాడుకోవడానికి అంగీకరిస్తూ సంతకం చేసారని ఈ కారణంగా జడ్చర్ల ప్రాంతం నష్టపోయిందంటూ అనిరుధ్ రెడ్డి నిందించారు. ఈ కార్యక్రమంలోనే రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.





**సనత్ నగర్, ఆగస్టు 26, (పద్మక్రాంతి ప్రతినిధి):**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు మూల రాజ్ కుమార్ గౌడ్ కు బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. రాజ్ కుమార్ గౌడ్ సోమవారం గుండెపోటుతో మరణించారు. కాగా మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసం నుండి అంతిమయాత్ర ప్రారంభం కాగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజ్ కుమార్ గౌడ్ పాడె మోశారు. అంతకు ముందు రాజ్ కుమార్ గౌడ్ భౌతికకాయంపై పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాయదుర్గంలోని గౌడ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

## హాస్పటల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే నిరవధి సమ్మెలోకి వెళ్తాం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 26,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని డిఎంఈ/ టీవీవిపి పరిధిలో మెడికల్ కాలేజి, జిజిహెచ్ ఆసిఫాబాద్, కాగజ్ నగర్ లో పనిచేస్తున్న ఏరియా హాస్పిటల్ తో పాటు సిర్పూర్ టి, బెజ్జూరు,తీర్యాని మరియు వాంకిడి హాస్పటల్ లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు సిబ్బందికి పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించి, 2022 నుంచి రావాల్సిన మూడు సంవత్సరాల ఈపీఎఫ్ పూర్తి వివరాలు అలాగే ఈఎస్ఐ కార్డ్స్ తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత ఏ రోజు నుంచైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగి ఉపేందర్ తెలిపారు. మంగళవారం ఏరియా హాస్పిటల్ దగ్గర నిరసన తెలియజేసి హాస్పటల్ లోని జూనియర్ అసిస్టెంట్ కార్తీక్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎంఈ ,టీవీవీపీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ మరియు థర్డ్ పార్టీ సిబ్బంది ఉద్యోగులందరును ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి అని అన్నారు. ఆగస్టు-2022 నుంచి కార్మికులకు రావాల్సిన ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలి, ఈఎస్ఐ కార్డ్స్ ఇవ్వాలి అని అన్నారు. పెండింగులో ఉన్న జీతాలు చెల్లించాలి అని అన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలి, అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వాలి అని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేయాలి, ప్రభుత్వమే కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి అని అన్నారు. ఒకటో తేదీన బ్యాంక్ ద్వారా వేతనాలు చెల్లించాలి అని అన్నారు. కొత్తగా నియమించబడిన సిబ్బందికి కూడా ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలి,అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వాలి. అని అన్నారు. జాతీయ పండుగ లీవులు ఇవ్వాలి అని అన్నారు.

మహిళ ఉద్యోగికి 240 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలి అని అన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. ప్రతి కార్మికునికి రెండు జతల బట్టలు ఇవ్వాలి అని అన్నారు. సమ్మె చేయవలసిన పరిస్థితి వస్తే సమ్మె కాలానికి కూడా పూర్తి వేతనం చెల్లించాలి అని అన్నారు. కాంట్రాక్టు,ఏజెన్సీ మారిన కార్మికులను మార్చరాదు, పాత వారినే యధావిధిగా కొనసాగించాలి అని అన్నారు. చర్చల సమయంలో వచ్చే ఇతర డిమాండ్ల పై కూడా చర్చించి పరిస్కారం చేయాలి అని అన్నారు. డిమాండ్లను సత్వరమే పరిస్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి దివాకర్, ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి తో పాటు కార్మికులు తుకారాం,తిరుపతి,మారుతి,దేవి రావు,పరమేశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పెంచడం చేతకాకపోతే సీఎం పదవికి రాజీనామా చెయ్.

- సెప్టెంబర్ 9న ఛలో హైదరాబాద్..
- పెన్షన్ దారుల మహాగర్జన: పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

**పద్మక్రాంతి, ఆగస్టు 26, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**





వికలాంగుల పెన్షన్ రూ 6 వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో సలేహా ఫంక్షన్ హాల్లో జడ్చర్ల నియోజకవర్గ సన్నాహక సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ...పెన్షన్ లు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు. కొత్త పెన్షన్ దారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ సెప్టెంబర్ 9న పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల అధ్యక్షులు గడ్డం యాదయ్య, సావిత్రి రంగా, జిల్లా మహిళ అధ్యక్షురాలు పెన్షన్ దారులు సుజాత, తిరుపతమ్మ, చిన్న అంజయ్య, నాగయ్య, నరసమ్మ, వెంకటయ్య, రాములు, జంగన్న, గోపాల్ రెడ్డి, నిలమ్మ, రాజు, రఫిక్, పద్మ, రమేష్, గురువారెడ్డి, ఎల్లమ్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**పద్మక్రాంతి, ఆగస్టు 26, మహబూబ్ నగర్ జిల్లా:**

జిల్లాలోని నవాబు పేట మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన ఎర్ర సత్యం చౌరస్తా దగ్గర రైతులు యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. నిరాశ చెందిన రైతులు దాదాపు 2 గంటల పాటు ధర్నా నిర్వహించగా భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. రైతుల ధర్నా కు మండల బిఆర్ఎస్. నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన మండల తహసీల్దార్. స్థానిక ఎస్సై. చేరుకొని సమస్య. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి యూరియా సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి.

- బిజెపి రాష్ట్ర నాయకులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,
- ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

**పద్మక్రాంతి, ఆగస్ట్ 26, మిడ్జిల్:**



డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి లు తెలిపారు. వినాయకుడు అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతికార్యం ఆయన ఆశీర్వాదం తోనే సాఫల్యాన్ని పొందుతామన్నారు. మట్టి గణపతులకు పూజించాలని, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

## కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు.



**మెదక్ జిల్లా, పాపన్న పేట, ఆగస్టు26 (పద్మక్రాంతి ప్రతినిధి):**

మెదక్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పాపన్నపేట మండలంలోని గాజులగూడెం, కొత్తపల్లి, అన్నారం, అబలాపూర్, యూసుఫ్పేట, కొడపాక, పోడ్చంపల్లి, కుర్తివాడ, నార్సింగ్ గ్రామాల్లో కల్లు దుకాణాలను ఎక్సైజ్ అధికారులు తనికి చేశారు. ఈసందర్భంగా డి.టి.ఎఫ్ సిఐ గోపాల్ మాట్లాడుతూ.. కల్లు దుకాణాలను పరిశు భ్రంగా ఉంచాలని యజమానులను ఆదేశించారు. కల్తీకల్లు అక్రమ విక్రయాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యానికి హానికలిగించే మత్తు పదార్థాలను కలిగివున్న వ్యకుల యొక్క సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. పలు కల్లు దుకానాల నుండి సేకరించిన కల్లు శాంపిల్స్ ను తదుపరి రసాయన పరీక్షల నిమిత్తం మెదక్ ఎక్సైజ్ స్టేషన్ కు పంపిస్తున్నామని వెల్లడించారు. తనికిలలో ఎస్ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుల్స్ చంద్రయ్య, ఎల్లయ్య, పోలీసులు రాజు, హరీష్ , నవీన్, నరేష్, రవి పాల్గొన్నారు.

## ఇక నుంచి చేయూత పింఛన్లు పోస్టల్ ద్వారా పంపిణీ.

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**పద్మక్రాంతి, ఆగస్టు26, (మెదక్ జిల్లా ప్రతినిధి):**

చేయూత పింఛన్లు పోస్టల్ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం రోను వేలిముద్రల మిషన్ తోపాటు పవర్ అడాప్టర్ ద్వారా ఇతర సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెర్ప్ అధికారుల ద్వారా అందిన 111 శ్యామ్ సంఘ్, 12 జిబి ఫోన్లు మంత్ర వేలిముద్రల మిషన్ తోపాటు పవర్ ఆడాపుటర్ ఇతర సామాగ్రి కలెక్టర్ అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూలై-2025 మాసము నుండి పింఛనుదారులకు ముఖ వర్చస్తు ద్వారా పంపిణీకి చర్య గైకొనబడుచున్నందున, అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకము అయిన చేయూత పింఛను ప్రతి మాసము నిర్ణీత గడువులోపు సంబంధిత లబ్దిదారులకు మంజూరైన రొక్కము అందజేయుటకు చర్యలు తీసుకుంటూ, ప్రణాళికా బద్దంగా ఎలాంటి లోటు పాట్లకు తావివ్వకూడదని లెక్టర్ వివరించారు. మెదక్ జిల్లా పరిధి క్రింద గల మొత్తం 1.12 లక్షల పింఛను దారులలో 50,580 వరకు సంబంధిత గ్రామ పోస్టాఫీసు ద్వారా గ్రామ పరిధి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల లచే పిఓటిడి మిషన్ ద్వారా పంపిణీ కావించబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీవో పెన్షన్ రంగాచారి పెన్షన్ సెక్షన్స్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# "ఫెడరేషన్" లో నియంతృత్వ పోకడల్లేవ్..!

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య
- ఫెడరేషన్ లో నిబద్ధతగా కష్టపడే వారికే గుర్తింపు
- మన ఐక్యతే వారికి సమాధానం
- ఫెడరేషన్ ఎవరికి భయపడదు
- రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ ఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం



**పద్మక్రాంతి ఆగస్టు 26 (చేవేళ్ల, ప్రతినిధి):**

టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీఏకగ్రీవంగా ఎన్నిక చైర్మన్ సిలువేరు సురేష్, అధ్యక్షులు రఘపతి,కార్యదర్శి శ్రీనివాస్ చారి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ 3వ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు.



పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచక్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రాయం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు.

### రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషను బలోపేతం చేస్తాం - ఎం. సైదులు

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ను జిల్లా బలోపేతం చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ధీమా వ్యక్తం చేశారు. సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ కోసం వివిధ విభాగాల సన్నాహక కమిటీలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యతో కలిసి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రంగారెడ్డి జిల్లాలో నియోజకవర్గాల్లో ఫెడరేషన్ ఎంతో బలపడుతుందని జిల్లాలో దాదాపు 400కు పైగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామం ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనలు సలహాలు మద్దతు ఎంతో అండగా నిలిచిందన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద నాయకులు కార్యకర్తలు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో మహాసభలను విజయవంతం చేయాలని సైదులు సూచించారు.

### రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీ

రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ప్రకటించారు. ఇందులో అనేక విభాగాలకు సంబంధించిన కమిటీలను నిర్ణయించారు. ఆహ్వాన కమిటీ, ప్రచార కమిటీ, సభా ప్రాంగణ కమిటీ, భోజనాల నిర్వహణ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీలను వారు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా ఆహ్వాన కమిటీలో టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ గా చిలీవేరు సురేష్, అధ్యక్షులుగా వి.రఘుపతి, కార్యదర్శిగా శ్రీనివాసాచారి, కోశాధికారిగా నోముల శ్రీశైలం, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, లక్కాకుల రమేష్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సిహెచ్ రాజు, సురేందర్, డి.శంకర్, సహాయ కార్యదర్శిగా ఎం. సైదులు, జోగు శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్, మిద్దెల సత్యనారాయణ, నరేష్, జగన్, నరసింహ, రఘునందన్, ఈసీ మెంబర్లుగా వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. గౌరవ అధ్యక్షులుగా బి. దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా మహాసభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ, జర్నలిస్టుల సమీకరణ తదితర కమిటీల తోపాటు 60 మందితో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

# విస్లావత్ రవి నాయక్ మృతి బాధాకరం: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



- ఇందిరమ్మ రాజ్యంలో అగని రైతు ఆత్మహత్యలు.
- రవి నాయక్ పార్థివ దేహంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన కుటుంబ సభ్యులు.
- మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి రూ. 50 వేలు ఆర్థిక సహాయం.

**పద్మక్రాంతి, ఆగస్ట్ 26, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**



జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామం ఈర్లపల్లి తాండకు చెందిన విస్లావత్ రవి నాయక్ (40) అప్పుల బాధతో పురుగుల మందు తాగి రైతు మృతి చెందారు. గొల్లపల్లి స్టేజ్ వద్ద కుటుంబ సభ్యులు రైతు విస్లావత్ రవి నాయక్ మృతదేహాన్ని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నిరసనలో పాల్గొన్నారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆనంతరం రైతు విస్లావత్ రవి నాయక్ పార్థివ దేహాన్నికి అయన పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.. గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు రవి నాయక్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, జడ్చర్ల వంద పడకల ఆసుపత్రిలో సిబ్బంది లేక పట్టించుకోక పోవడంతోనే రైతు రవి నాయక్ మృతి చెందాడని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్దానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిర్లక్ష్యానికి నిదర్శనం అని మాజీ మంత్రి పేర్కొన్నారు. అసమర్థత ఎమ్మెల్యే పాలనలో రైతులు చనిపోతున్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

- తండ్రి కూతురు దుర్మరణం
- బాధిత కుటుంబాని న్యాయం చేయాలని బంధుమిత్రులు జాతీయ రహదారిపై బైఠాయింపు

**పద్మక్రాంతి ఆగస్టు 26 (చేవేళ్ల, ప్రతినిధి):**



చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో బైక్ పై వెళ్తున్న తండ్రి, కూతురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ హృదయవిధార ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణకేంద్రంలోని బీజాపూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. చేవెళ్ల నుండి వికారాబాద్ వెళు న్న మోటర్ బైక్ ని వెనక నుంచి లారీ ఢీకొట్టటంతో తండ్రి కూతురు లారీ చక్రాల కింద నలిగిపోయారు. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న తండ్రి కూతురు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతులకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా సంఘాలు చేవెళ్ల పోలీస్ స్టేషన్



ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా ఆందోళన నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘటన స్థలానికి వచ్చి తమకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి మృతుడి కుటుంబానికి 3 ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం తరఫున మృతుడి కుటుంబానికి ఇస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు శాంతించారు. ధర్న విరమించారు. సుమారు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు చేవెళ్ల, షాబాద్ సీఐలు భూపాల్ శ్రీధర్, కాంత రెడ్డిలు రోడ్డుపై ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. లారీ డ్రైవర్ పై కేసు నమోదుచేశామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

బుధవారం , ఆగష్టు 27, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మేకల దొంగల ఆటకట్టు

- రెండు గ్రూపుల వారి అరెస్ట్
- భారీగా నగదు, కార్లు స్వాధీనం

**నల్లగొండ,ఆగస్టు26(పద్మక్రాంతి):**

ఆవులే కాదు.. మేకలు, గొర్రెల దొంగలు కూడా బయలుదేరారు. రాత్రుల్లో కార్లలో రావడం.. సైలెంట్ గా ఎత్తుకెళ్లడం. మంగళవారం నల్గొండ జిల్లాలో నాలుగు జిల్లలకు చెందిన దొంగల ముఠాను జిల్లా పోలీసులు పట్టుకున్నారు. మేకల దొంగలను అరెస్టు చేసిన తర్వాత వాళ్ల ప్లాన్ లు.. వాళ్ల దగ్గర ఉన్న డబ్బు, వాహనాలు చూసి షాకయ్యారు పోలీసులు. పట్టుబడిన వారిలో నాలుగు గ్యాంగ్ లలో మొత్తం 16 మంది సభ్యులు ఉన్నారు. వీళ్లంతా 26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగిలించినట్లు పోలీసులు చెబుతున్నారు. వీరి వద్ద 2 లక్షల 46 వేల రూపాయల నగదు, 2 లక్షల 75 వేల రూపాయల విలువైన 22 గొర్రెలు, రూ.47 లక్షల విలువై 8 కార్లు స్వాధీనం చేసుకున్నారు. గతంలో 30కి పైగా నేరాలలో జైలు జీవితం గడిపినా నిందితుల ప్రవర్తన మారలేదని పోలీసులు అంటున్నారు. శాలిగౌరారం బైరవోనిబండ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. దొంగిలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నారు. వీరు నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారు. సంపంగి వెంకటేష్, వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంపంగి శారద, వరికుప్పల రవి అలియాస్ చింటూ, గండికోట శివ కుమార్ , అమ్ములూరి విజయ్ , వరికుప్పల రాజు , లింగాల అశోక్ , ఉడం కళ్యాణి , కొటేశ్ అలియాస్ లడ్డు , కనుకుల బేబీ అనే ఎనిమిది మంది రెండు గ్యాంగులుగా ఏర్పడి మునుగోడు, గుర్రంపూడు, నిడ్మనూర్, డిండి, కేతేపల్లి, వాడపల్లి, మర్రిగూడ, చింతపల్లి, మల్లెపల్లి, యాచారం, బాలానగర్, సిద్దాపూర్, కడ్తాల్, కొత్తూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంకో గ్యాంగ్ లో వినోద్, ప్రసాద్, సహదేవ్, కలసి ఒక గ్యాంగ్ గా ఏర్పడి చిట్యాల, భువనగిరి అన్ని మండలాలలో 26 దొంగతనాలలో దాదాపు 200 మేకలను దొంగతనం చేశారని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## బిజెపి సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన

- నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారన్న ఎంపి కొండా

**హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):**

తెలంగాణలో భాజపా వ్యవహారంపై ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తనను ఫుట్‌బాల్‌లా ఆడుకుంటున్నారని నిరసన తెలిపారు. ఇందుకు అనుగుణంగా భాజపా రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. రామచందర్ రావును కలవమంటున్నారు. రామచందర్‌రావును కలిస్తే.. అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారు. ఒకరిని కలిస్తే మరొకరి పేరు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

- ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్

**విశాఖపట్నం,ఆగస్ట్26(పద్మక్రాంతి):**



ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

**హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# మా భూమిలో రెవిన్యూ సర్వే చేసి పాతిన రాళ్లను తొలగించారు.

- ఎండోమెంట్ భూమి అని దౌర్జన్యం చేస్తున్న
- దేవాలయ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, ఈవో సత్యచంద్ర రెడ్డిలు.
- అవేదన వ్యక్తం చేసిన రైతు పెద్దూరి కృష్ణయ్య.

**ఊర్కొండ, ఆగస్టు 26 (పద్మక్రాంతి):**



ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వద్ద ఉన్న భూమిని సర్వే చేస్తున్నామని మాకు నోటీసులు అందాయని రైతు పెద్దూరి కృష్ణయ్య తెలిపారు. దీంతో మా భూమి వద్దకు వెళ్తామని చెప్పారు. రెవెన్యూశాఖ కొలతలు నిర్వహించి దేవాలయం భూమి సరిహద్దు రాళ్లను అక్కడే ఉండి సిబ్బంది పోతారని చెప్పారు. పాతిన వారం రోజుల తర్వాత దేవాలయ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, ఈవో సత్యచంద్ర రెడ్డిలు వచ్చి రెవెన్యూశాఖ పాతిన రాళ్లను తొలగించి వారు ఇష్టానుసారంగా మా భూమిలో మళ్ళీ రాతికడిలు పాతారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జీఓ నెంబర్ 1406, 1958లో నిబంధనల ప్రకారం మాకు 1960 లో మా తండ్రి పెద్దూరి రామయ్య గౌడ్ తండ్రి పెద్దూరి బాలయ్య గౌడ్ కు 3.11 గుంటలు భూమిని ఇచ్చిందని అన్నారు. ఈ సర్వే నెంబర్ 230 లో నా భాగంగా 1.26 గుంటలు ఉందన్నారు. దేవాలయం సరిహద్దు భూమిలో నేను ఉండడం వలన నీది అసైన్డ్ ల్యాండ్ అని ఇది ఎండోమెంట్ స్తలం అని మేము ఎవరి భూమినైనా కబ్జా చేసి ఆక్రమించుకోవచ్చని చెప్పి దౌర్జన్యంతో వృద్ధుని అని చూడకుండా అహంకారంతో ఇష్టారీతిన బూతులతో తిడుతూ భయంబ్రాంతులకు గురిచేసారని తెలిపారు. మాకు న్యాయం చేయాలని కోరుతున్నామని తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పద్మక్రాంతి ,ఆగస్టు26 (మెదక్ జిల్లా ప్రతినిధి):**

జిల్లాలో రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరవులు వంటి నీటమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు,కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు. సహాయక చర్యల కోసం తహసీల్దార్లు,ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

### విద్యుత్తు పట్ల ఎంతో జాగ్రత్తలు పాటించాలి:

- జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ నారాయణ నాయక్.



జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నారాయణ్ నాయక్.

ప్రస్తుత వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ విద్యుత్తు పట్ల ఎంతో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా రైతులు, గృహ వినియోగదారులతో పాటు ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందిగా తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ షాక్, షార్ట్ సర్క్యూట్ వంటి దుర్ఘటనలు జరగడానికి ఎక్కు వగా అవకాశం ఉంటుందని. సామాన్య ప్రజలు, విద్యాసంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం.

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి.
- రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండలాల్లో సభ్యత్వ సేకరణ.

**పద్మక్రాంతి ఆగస్టు 26 (మెదక్ జిల్లా ప్రతినిధి):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాల్ చారి అన్నారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట,నార్సింగి మండల కేంద్రాల్లో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రామాయంపేట పట్టణ అధ్యక్షులు బసనపల్లి మల్లేశం ఆధ్వర్యంలో ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ దయాల్ చారి జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను పరిష్కరించుకొని,హక్కులను సాధించుకోవచ్చని చెపారు. టీయూడబ్ల్యూజే ఏరాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయదని, పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే స్వాగతిస్తామని, జర్నలిస్టులకు సమస్యలు సృష్టిస్తే మాత్రం ఎవరిపైనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ, సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్,ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, మాజీ రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు అమరేందర్ రెడ్డి, పటేరి రాము,రాగి లింగం కట్ట ప్రభాకర్,బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, రామారపు యాదగిరి, కర్రె నరేందర్, నారాయణ, ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ని అభినందించిన కలెక్టర్.

**11 బంగారు పథకాలు, అంతర్జాతీయ బంగారు పథకాలు, రెండు చాంపియన్షిప్స్ అందుకున్న నితన్య సిరి.**



**పద్మక్రాంతి, ఆగస్టు 26,(మెదక్ జిల్లా ప్రతినిధి):**

జాతీయస్థాయిలో కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిత్య సిరిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం తన ఛాంబర్ లో గెలిచిన మెడల్స్ సర్టిఫికెట్లతో సత్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం అని అన్నారు. నిత్య సిరి మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ గురుకుల పాఠశాలలో కరాటే మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కాయ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో నిత్య సిరి ప్రతిభ చాటడం ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలకు గర్వకారణం అని అన్నారు. మెదక్ కు చెందిన నిత్య సిరి కరాటేలో సీనియర్ బ్లాక్ బెల్ట్, గర్ల్స్ విభాగంలో కట, వెపన్స్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అంతేకాకుండా ఉత్తమ రెఫ్రీగా కూడా నిత్య సిరిని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇండియా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్ గత 8 సంవత్సరాలుగా స్థానిక కరాటే మాస్టర్ నగేష్ మల్లారి వద్ద శిక్షణ పొందినందుకు జిల్లా కలెక్టర్ ఎంతగానో వారిని ప్రశంసించారు ఇలాంటి ఆడపిల్లలే మనకు కావాలని కొనియాడారు. 11 బంగారు పథకాలు, అంతర్జాతీయ బంగారు పథకాలు, రెండు చాంపియన్షిప్స్ అందుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్, తల్లిదండ్రులు నామ కృష్ణ కీర్తి నేత తదితరులుపాల్గొన్నారు.

# భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత

- ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ
- వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం

**హైదరాబాద్,ఆగస్ట్26(పద్మక్రాంతి):**

గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక.ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లు వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టుకున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుసాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభమయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించేవారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.